RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ - సంపుటి :11 - సంచిక 343 - పేజీలు : 8- వెల : రూ : 3- శుక్రవారం 3 , మే 2024

## హై లైట్స్


### కేటీఆర్ రోడ్ షోలు విజయవంతం చేస్తాం : ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్ వాస్తవ తెలంగాణ : మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించే రోడ్ షోలను విజయవంతం చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్‌లో ఈ నెల 4 న జరిగే రోడ్ షో స్థలాన్ని మల్లారెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అన్ని వర్గాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు లభిస్తుందన్నారు. కేటీఆర్ రోడ్ షోకు బీఆర్ఎస్ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మల్లారెడ్డి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం ఖాయమన్నారు.

### ఏపీ ప్రజలకు అలెర్ట్..

అమరావతి – వాస్తవ తెలంగాణ : ఏపీలోని పలు మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తున్నాయి. శుక్రవారం (మే 3)నాడు కూడా ఏపీలోని 28 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 156 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉంది. శనివారంనాడు (మే 4) ఏపీలోని 21 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 261 వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల సంస్థ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు. శ్రీకాకుళం 4, విజయనగరం 10, పార్వతీపురంమన్యం 14 మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. శుక్రవారంనాడు వడగాల్పులు వీచే అవకాశం ఉన్న మండలాలు (156):శ్రీకాకుళం 10, విజయనగరం 12, పార్వతీపురంమన్యం 1, అల్లూరిసీతారామరాజు 10, అనకాపల్లి 11, కాకినాడ 7, తూర్పుగోదావరి 4, ఏలూరు 3, కృష్ణా 2, ఎన్టీఆర్ 11, గుంటూరు 9, పల్నాడు 26, బాపట్ల 3, ప్రకాశం 23, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు 13, నంద్యాల 1, అనంతపురం 1, అన్నమయ్య 2, తిరుపతి 7 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందన్నారు. వడగాల్పులు వీచే మండలాల పూర్తి వివరాలు క్రింది లింక్లో చెక్ చేసుకోండి.. గురువారం ప్రకాశం జిల్లా ఎంద్రపల్లిలో 47.1ీ%జ%, మార్కాపురంలో 47ీ%జ%, నంద్యాల జిల్లా బనగానపల్లెలో 46.7ీ%జ%, నెల్లూరు జిల్లా వేపినాపి అక్కమాంబాపురంలో 46.6ీ%జ%, చిత్తూరు జిల్లా తవణంపల్లె, వైయస్సార్ జిల్లా జమ్మలమడుగులో 46.4ీ%జ%, అనంతపురం జిల్లా తెరన్నపల్లి, కర్నూలు జిల్లా గూడూరు, పల్నాడు జిల్లా విజయపురిలో 45.3ీ%జ%, తిరుపతి జిల్లా చియ్యవరంలో 44.8ీ%జ%, ఎన్టీఆర్ జిల్లా చిలకల్లులో 44.6ీ%జ% అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. 14 జిల్లాల్లో 43ీ%జ% కు పైగా ఉష్ణోగ్రతలు నమోదైందన్నారు. అలాగే 33 మండలాల్లో తీవ్రవడగాల్పులు, 188 మండలాల్లో వడగాల్పులు వీచాయని



అందరు బాగుండాలి అందులో మనం ఉండాలి



## కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టించిన కేసీఆర్ బస్సు యాత్ర

కేటీఆర్



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ : బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభంతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెల్లో దడ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజా స్పందనను చూసి ఆ రెండు పార్టీలు ఓర్వలేకపోతున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన పరుష పదజాలం మీద ఎన్నికల సంఘానికి 8 ఫిర్యాదులు ఇచ్చాం. కానీ చర్యల్లేవు. కేసీఆర్‌ను ఉరితీస్తాం.. లాగుల తొండలు వదులుతాం.. ముడ్డి మీద డ్రాయర్ కూడా ఉండదు.. కేసీఆర్ తల నరకండి.. కేసీఆర్ తల తెగ్గోయండి అని రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ మాటలు ఎన్నికల సంఘానికి నీతిసూక్తులు, సుభాషితాల్లాగా వినబడుతున్నట్లుంది. ఈ మాటలు ఈసీకి వినిపించవు. అదే కేసీఆర్ నేతన్నలు, రైతుల పక్షాన మాట్లాడితే గట్టిగా ఒక్క మాట మాట్లాడితే.. 48 గంటల నిషేధం విధించారు అని కేటీఆర్ తెలిపారు. ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ పన్నాగం..బడా భాయ్.. చోటా భాయ్ కన్నుసన్నల్లో కేంద్ర ఎన్నికల సంఘం పని చేయకపోతే.. తామిచ్చిన 27 ఫిర్యాదులపై స్పందించాలి. రేవంత్ మీద 8, మరో 19 ఫిర్యాదులు మిగతా పార్టీ నాయకులు, వారి వైఖరి మీద ఈసీకి ఫిర్యాదు చేశాం. ఒక్కటంటే ఒక్కదాని మీద కూడా చర్య లేదు. కొండా సురేఖకు మందలింపు తప్ప ఒక్కటంటే ఒక్క చర్య లేదు. వారి ప్రచారాన్ని నిషేధించలేదు. కేసీఆర్ బస్సు యాత్ర ప్రారంభించగానే కాంగ్రెస్‌కు, బీజేపీకి దడ పుట్టింది. స్టేట్‌లో ఇంటెలిజెన్స్ రిపోర్ట్, కేంద్రంలో ఐబీ రిపోర్టు ఎప్పటికప్పుడు ఇస్తున్నాయి. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంచి స్పందన వస్తుందని ఆ పార్టీలకు కంటగింపుగా మారింది. 2014లో బడా భాయ్ చేసిన మోసం, 2023లో చోటా భాయ్ చేసిన మోసాన్ని పూసగుచ్చినట్టు ప్రజలకు వివరిస్తుంటే.. తట్టుకోలేక ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇది ఒక పన్నాగం అనేది పార్టీ స్థిరమైన అభిప్రాయం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# కేసులపై తగ్గేదేలే – సీఎం రేవంత్



ఆసిఫాబాద్ – వాస్తవ తెలంగాణ : ఆసిఫాబాద్ సభలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. బి జె పీ కి 400 సీట్లు వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు రేవంత్. రిజర్వేషన్లపై ప్రశ్నించినందుకే తనపై కేసు పెట్టారన్నారు. ఢిల్లీ పోలీసులను పంపి అరెస్ట్ చేయాలని చూస్తున్నారని, ఇలాంటి కేసులకు తాను భయపడనన్నారు. గతంతో తనపై 200 వందల కేసులు పెట్టి చంచలగూడ, చర్లపల్లి జైలుకు పంపారని గతాన్ని గుర్తు చేశారు. అయినా తాను ఎక్కడా వెనకడుగు వేయలేదని ఆసిఫాబాద్ జనజాతర బహిరంగ సభలో ప్రజలకు తెలిపారు సీఎం రేవంత్ రెడ్డి. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొమురంభీం ఆసిపాబాద్ జిల్లాలో బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బీజేపీపై అనేక ఆరోపణలు చేశారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు ఆదిలాబాద్ సమస్యలను వినిపించేందుకు ఆదివాసీ ఆడబిడ్డకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందన్నారు. ఆసిఫాబాద్?కు ఒక ప్రత్యేకత ఉందని.. ఆసిఫాబాద్ ప్రజలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపుతారో ఆ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలుస్తుందని చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ? అసెంబ్లీ ఎన్నికల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచి ఉంటే అభివృద్ధికి మరింత అవకాశం ఉండేదన్నారు. ఈ ప్రాంతంలో కొమురంభీం ప్రాజెక్ట్ వట్టివాగు ప్రాజెక్ట్?లున్నా.. సాగు నీరొచ్చే దారి లేదన్నారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి ఉంటే నీళ్ల కష్టాలు ఉండేవి కావని తెలిపారు. ఈ ప్రాంతం నుండి సోయం బాపురావును మీరు గెలిపిస్తే బీజేపీ అధిష్టానం ఈ ప్రాంతానికి ఒక్క మేలు చేయలేదని.. అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ కానీ కేంద్రంలో బీజేపీ కానీ ఈ ప్రాంతాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. సోయం బాపురావుకు బీజేపీ మోసం చేసి ఈసారి టికెట్ కూడా ఇవ్వలేదని ఆరోపించారు. మొట్టమొదటి సారి ఆదివాసీ ఆడబిడ్డ ఆత్రం సుగుణకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చిందని తెలిపారు. ఆత్రం సుగుణ టీచర్?గా పిల్లల మీద ఎంత ప్రేమ ఉందో వాళ్ల భవిష్యత్ మీద ఎంత ఆలోచన ఉందో ఎంపిగా అవకాశం ఇస్తే అంతే ప్రేమతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని సీఎం రేవంత్ తెలిపారు. ఆనాడు ఇందిరమ్మ.. ఇంట్లో ఉండే పేద ఆదివాసీ బిడ్డకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అసెంబ్లీలో కొట్లాడుతున్నడని.. ఆత్రం సుగుణకు పట్టం కడితే అంతే జోష్ తో మీ తరుపున పార్లమెంట్?లో గళం వినిపిస్తారన్నారు. నాకు ఆదిలాబాద్

4

## కూటమి మేనిఫెస్టోలో మోదీ, పవన్ ఫోటోలు మాయం'.



అమరావతి – వాస్తవ తెలంగాణ : కూటమి మేనిఫెస్టోలో మోదీ ఫోటో మాయమైందని పేర్ని నాని చంద్రబాబుకు కౌంటర్ వేశారు. మచిలీపట్నంలోని వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేయాలని కూటమి నేతలు చూస్తున్నారన్నారు. బీజేపీతో తాను కలిశానంటే ఐదు కోట్ల ప్రజల శ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసమేనని చంద్రబాబు చెప్పడంపై మాజీ మంత్రి పేర్ని నాని కౌంటర్ వేశారు. మొన్నటి వరకు ముగ్గురు ఫోటోలతో ప్రచారం చేసిన చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేసే సమయానికి కేవలం పవన్, చంద్రబాబు ఫోటోలు మాత్రమే ఉన్నాయని ఎద్దేవా చేశారు. కూటమి నేతలు మేనిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. చంద్రబాబు, పవన్ కూటమి మేనిఫెస్టోకు బీజేపీ మద్దతు లేదన్నారు. గతంలో 2019 ఎన్నికల్లో మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటోలతో కూడిన మేనిఫెస్టోతో ఇంటింటికీ ప్రచారం చేశారన్నారు. ఆ మేనిఫెస్టో కాగితంపై చంద్రబాబు సంతకం కూడా చేశారన్నారు. తాజాగా కూటమి మేనిఫెస్టో గురించి సూపర్ 6 పేరుతో ఇచ్చిన ఒక పత్రిక ప్రకటనలో పవన్ కళ్యాణ్ ఫోటో కూడా మాయమైందని కౌంటర్ వేశారు. ఎన్నికలు దగ్గరకు వచ్చాక కూటమి మేనిఫెస్టోలో పవన్ ఫోటో కూడా మాయమైందని కేవలం చంద్రబాబు ఫోటో ఒక్కటే ఉందని సెటైర్లు వేశారు. గతంలో సూపర్ 6లో పెన్షన్ రూ. 4 వేలు ఇస్తామని చెప్పి తాజాగా ఆ పథకాన్ని సూపర్ 6 నుంచి ఎక్కడా కనపడకుండా చేశారన్నారు. వీటికి ఆధారంగా నిత్యం అచ్చయ్యే వార్తాపత్రికలను చూపించారు అయన. ఇలా ఫోటోలతో పాటు పథకాలు కూడా మాయమవుతున్నాయని వ్యంగాస్త్రాలు సంధించారు మాజీ మంత్రి పేర్ని నాని.

## మాట్లాడిన ప్రతిసారీ ప్రధాని మోదీ అసహానానికి లోనవుతున్నారు -రాహుల్ గాంధీ



డిల్లీ – వాస్తవ తెలంగాణ : తాము మహిళలకు మహాలక్ష్మి పథకం గురించి మాట్లాడిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ చిరాకు పడుతున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ సొమ్ము తన బిలియనీర్ స్నేహితులకు చేరదని ఆయన అసహానానికి లోనవుతున్నారని ఆక్షేపించారు. కర్నాటకలోని శివమొగ్గలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు అప్రంటీస్ హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాషాయ పాలకులు మీకు నిరుద్యోగాన్ని ప్రసాదిస్తే తాము అప్రెంటీస్ హక్కు కల్పించడంతో పాటు మీ బ్యాంకు ఖాతాల్లో రూ. లక్ష జమ చేస్తామని భరోసా ఇచ్చారు. అప్రంటీస్‌లో భాగంగా ప్రపంచశ్రేణి శిక్షణను యువతకు అందిస్తామని హామీ ఇచ్చారు.

## హిందూ సమాజాన్ని చీల్చేందుకు కాంగ్రెస్ కుయుక్తులు : ప్రధాని మోదీ



గుజరాత్ -వాస్తవ తెలంగాణ : కాంగ్రెస్ పార్టీ హిందూ సమాజాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. గుజరాత్‌లోని సురేంద్రనగర్‌లో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ద్వేషపూరిత ఉద్దేశంతోనే శివుడు, రాముడిపై ప్రకటన చేశారని మండిపడ్డారు. రామ, శివ భక్తుల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారని మోదీ ఆరోపించారు. మన ఆచార వ్యవహారాలు వేలాది సంవత్సరాల నుంచి వేళ్లూనుకున్నాయని, మన ఆచార వ్యవహారాలను చివరికి మొఘలులు కూడా విచ్ఛిన్నం చేయలేకపోయారని ప్రధాని పేర్కొన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వాటిని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తోందని చెప్పారు. నెల రోజుల కిందట రాహుల్ గాంధీ శక్తిని ధ్వంసం చేస్తానని చెప్పారని గుర్తుచేశారు. తాము శక్తిని ప్రార్థించేవారమని ప్రధాని పేర్కొన్నారు. రిజర్వేషన్లపై వాస్తవాలను తాను బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్ గతి తప్పిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ వ్యవహరించిన తీరును తాను ఎండగట్టడంతో ఉక్కిరిబిక్కిరైన కాంగ్రెస్ వరుసగా అసత్యాలను వల్లెవేస్తోందని ప్రధాని ఆరోపించారు.

# ఏఎస్ పేటలో ఆనం- వేమిరెడ్డి ల గెలుపు కోసం



## విస్తృతంగా టిడిపి ప్రచారం

ఏఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ల గెలుపు కోసం ఏఎస్పేట మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు టీడీపీ మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు పర్యవేక్షణలో గ్రామ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఏఎస్ పేట లో బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు ఏ ఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష,ఏఎస్ పేట బిట్–1 ఎంపీటీసీ భర్త మునీర్, బిట్ –2ఎంపీటీసీ భర్త షేక్ అఫ్జల్, మాజీ సర్పంచ్ డాక్టర్ షేక్ ఖాజామీయా మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర బాషా, నీలం గోవిందయ్య, సయ్యద్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్, ఉంగరాల కాలేషా, షేక్ యస్దాని భాష, సయ్యద్ రఫీ, షేక్ నజీర్ అహ్మద్, సయ్యద్ షఫీ, అస్మత్, షేక్ కలాం, షేక్ రహమత్ నవాజ్, సయ్యద్ షకిల్, సయ్యద్ జాకీర్ , షేక్ జంషీద్ ,లాహేక్, జన్నత్ హుస్సేన్, సుబహని, అస్లం,అర్షద్, షేక్ వసీం, షేక్ ఫరీద్, షేక్ రహమత్ బాషా, సలీం,తెలుగుదేశం, జనసేనా , భాజపా పార్టీ మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# దాసరి పల్లెలో వైసీపీ నుండి టిడిపిలోకి వలసలు..!

## ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు..!



ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి మండలం దాసరి పల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సురేష్ తెలుగుదేశం కండువాలు కప్పి సాదారంగా పార్టీలోనికి ఆహ్వానించారు.వైసిపి వీడి టిడిపిలోపార్టీలో చేరిన వారువార్డ్ నెంబర్ ఎస్ డి మహబూబ్ బాషా ఎస్ డి అహ్మద్ అలీ ఎస్ డి మహమ్మద్ గాడి ప్రభాకర్ రెడ్డి నరేందర్ రెడ్డి గౌస్ పీర్ అక్బర్ మాలాద్రి తదితరులు తెలుగుదేశం లో చేరారు. మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఎస్ డి కాలేశా ఎస్ డి ఖాజా నవాజ్ ఎం జిలాని ఎస్ డి అక్రమ్ ఎస్.కె మైనుద్దీన్ సర్దార్ మహమ్మద్ అలీ జాఫర్ అలీ రామయ్య గాడి వెంకట స్వామి రెడ్డి శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ఆంద్రాకు ఏరులై ప్రవహిస్తున్న తమిళనాడు పాండిచ్చేరి మద్యం

అరకొరగాపట్టుబడుతున్న మద్యమం

భారీగా గ్రామాల్లోకి తరలి వెళుతున్న మద్యందొరవారి సత్రం మండలం ఉచ్చూరులో వెలుగు చూసిన డ్యూటీ

ఫ్రీ మద్యం తమిళనాడు మద్యమం



సూళ్లూరుపేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి) : మండలం మంగళవారం తిరుపతి జిల్లా తడ మండలం బివి పాలెం ఛెక్ పోస్ట్ వద్ద తమిళనాడు నుండి డ్యూటీ ఫ్రీ మద్యం సుమారుగా 300 కేసులలో 14 వేల నాలుగు వందల క్వాటర్ బాటిళ్లను చెక్పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారుగా 742,000 ఉ ంటుందని అంచనా వేశారు. దీని టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ విజయకుమార్ సిబ్బంది పాల్గొనీ పట్టుకున్నారు.ఎన్నికల సమయంలో మే 13వ తేదీ సార్వత్రిక ఎన్నికలు ఆంధ్ర ప్రదేశ్ లో జరగనున్న కారణంగా నేతలు ఓటర్లకు పంపిణీ చేసేందుకు అనేక రకాలుగా మద్యాన్ని తమిళనాడు నుండి మరియు పాండిచ్చేరి నుండి అటు కర్ణాటక నుండి అనేక రకాలుగా మద్యమును దిగుమతి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో అక్రమ డ్యూటీ ఫ్రీ మద్యం దిగుమతి నీ పోలీసులు కావచ్చు నిఘా విభాగం కావచ్చు వీరుపూర్తి గా అరికట్టడం లో వైఫల్యం చెందుతున్నారు. ఓ టర్లను రాజకీయ నాయకులు ప్రలోభాలకు గురి చేయడం కోసం అనేక రాష్ట్రాల్లో నుండి దిగుమతి చేసుకుంటున్నా ఈ మద్యన్ని ఏ రకంగా నైనా ఆపడానికి చూడాలని కొంతమంది ప్రజలు విన్నవిస్తున్నారు. ఓటర్ డబ్బుకు గాని లేదా వేరే ఇతర వస్తువులు కానీ లేదా మద్యం కు కానీ అలాంటి వాటికి ప్రలోభాలకు గురికాకుండా వారి యొక్క ఓటును వారు స్వేచ్ఛగా స్వాతంత్ర్యం గా వేసుకునేటువంటి విధంగా ఉండాలన్న దృక్పథంతో మంచి నాయకులను ఎన్నుకోవాలి అనే లక్ష్యం తో ఎలక్షన్ కమిషన్ అనేక రకాలైన ఆంక్షలు విధించినప్పటికీ కూడా ఏదో ఒక రకంగా రాజకీయ వేత్తలు ఇతర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు.ఓటర్లను ఆకర్షించేందుకు ప్రలోభాలకు గురిచేసెందుకు ప్రయత్నిస్తున్నారు.అదే క్రమంలో రెండు రోజులు ముందు దొరవారిసత్రం మండలం ఉచూరు గ్రామం లో తమిళనాడు కు చెందిన మద్యమం డ్యూటీ ఫ్రీ బాటిళ్లు వెలుగు చూశాయి. బయట రాష్ట్రాల నుండి వచ్చే మద్యమును నిలుపు చేస్తే కానీ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎక్సైజ్ సిబ్బంది స్థానికంగా మద్యం ను అరికట్టడం కష్టం పూర్తి గా అరికట్టడం లో వైపల్యం చెందుతుంది. కానీ నిఘా విభాగం కానీ ఎక్సైజ్ అధికారులకు కానీ ఇవి ఏదో ఒకటి మాత్రమే పట్టుబడుతున్న విషయం అందరికి తెలిసిందే డ్యూటీ ఫ్రీ మద్యం ఇతర రాష్ట్రాలనుండి ఏరులై పారుతోంది. ఇందులో పది శాతం కూడా నిఘా విభాగం అధికారులు పట్టుకోలేక పోతున్నారు.ఈ విషయం అందరికి తెలిసిందే డ్యూటీ ఫ్రీ మద్యం అరికట్టే విషయం లో సంబంధిత అధికారులు అరికట్టాలని ప్రజలు భావిస్తున్నారు.

## ఆనం వెంకట రమణ రెడ్డి పై

# మేకపాటి అభిమానులు ఫైర్



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉ దయగిరిలో మేకపాటి కుటుంబం మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆనం వెంకట రమణారెడ్డి పై మేకపాటి అభిమానులు ఫైర్ అయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడో దాక్కొని అడుక్కొని దాగిన మందుతో పేలాపనలో పేలితే పగిలిపోద్ది అని గట్టిగా హెచ్చరించారు... నీ చరిత్ర ఉదయగిరి నియోజకవర్గం లో ప్రతి ఒక్కరికి తెలుసని మేకపాటి కుటుంబానికి ఉన్న ఆస్తులు నువ్వు చెప్పనక్కర్లేదని ఆయన మీద విరుచుకుపడ్డారు... వందల కోట్ల రూపాయలను విద్య కోసం దానధర్మం గా చేసిన కుటుంబం మేకపాటిని నేటికీ సిగరెట్లకి మందుకి అడుక్కుందినే బతుకు నీదని వారు విమర్శించారుమరొకసారి మేకపాటి కుటుంబం మీద ప్రేలాపనలు పేలితే ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు నడిరోడ్డులో గుడ్డలు ఊడదీసి కొట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని హితవు పలికారు.రాజ్యాంగ వ్యవస్థల మీద కళ్ళు బైర్లు కమ్మి నోటికి ఏ దోస్తే అది మాట్లాడితే చూస్తూ ఊరుకుంటామని అనుకోవద్దని హెచ్చరించారు మేకపాటి అభిమానులైన బి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముగించారు

# ఏఎస్ పేట దర్గాను సందర్శించిన విజయసాయిరెడ్డి.



ఏ ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి హరికృష్ణ) మండల కేంద్రమైన ఏ ఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మ గార్ల దర్గాను వైయస్సార్సీపి నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డిలు కలసి దర్శించుకున్నారు ఈ సందర్భంగా వారికి ఏ ఎస్ పేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు ఈ మేరకు దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పూజారి జునైద్ పాషా సమాధులపై ఉన్న గలేఫ్ వస్త్రాలను. వేణుంబాక విజయసాయి రెడ్డికి మేకపాటి విక్రమ్ రెడ్డి లకు బహూకరించారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపి కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జెడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష పందిపాడు సర్పంచ్ అల్లంపాటి కొండారెడ్డి మండల నాయకులు కోటిరెడ్డి సూర శ్రీనివాసులురెడ్డి కాటూరు జనార్దన్ రెడ్డి కల్లూరు ప్రభాకర్ రెడ్డి మైనారిటీ నాయకులు షేక్ షేరాజ్ అలీముజీర్ జకీర్ ఇలియాజ్ దర్గా సందని తదితరులు పాల్గొన్నారు

# మేకపాటి కుటుంబం తోనె మెట్ట ప్రాంతాల అభివృద్ధి కి మహర్దశ.

••

ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గం ప్రజల ఏళ్లనాటి కల..
మేకపాటి కుటుంబం నెరవేర్చిన వేళ...
మెట్ట ప్రాంత ప్రజల్లో ఎగసిపడిన ఆనంద జ్వాల



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మొన్నటి వరకూ ఆ రోడ్డు లో ప్రయాణం అంటే నరకానికి నకళ్లు..నేడు సొంత నిధులతో మేకపాటి కుటుంబం రోడ్డు మరమత్తులు చేపట్టడంతో ఆనందదాయక ప్రయాణం5 కోట్లు సొంత నిధులు వెచ్చించి 7 కిలోమీటర్ల మేర కలిగిరి నుండి సంగం వెళ్ళే రోడ్డు శరవేగంగా నిర్మాణందాదాపు ఇప్పటికే మెట్ట ప్రాంత అభివృద్ధి కి 500 కోట్ల విలువైన ఆస్తులు ప్రభుత్వానికి అప్పగించిన మేకపాటి కుటుంబంలిఆ కుటుంబం కి ప్రతిపక్షాల మాదిరి పబ్లిసిటీ పిచ్చి లేదు. మెట్ట ప్రాంత ప్రాంతాలను అభివృద్ధి చేయాలి అన్నదే మేకపాటి కుటుంబం ఆరాటమ్.ట్రస్ట్ అని పెట్టి ఊరికి వంద రూపాయలు సహాయం చేశారో లేదో తెలీదు కాని పెయిడ్ ఆర్టిస్ట్ ల ద్వారా పిచ్చి పరాకాస్టకు చేరే విధంగా ప్రచారం చేయించుకుంటున్న రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధి కొరకు వందలాది కోట్లు ఖర్చు చేసి ప్రచార ఆర్భాటాలకు దూరం గా ఉంటున్న మేకపాటి కుటుంబం పై నియోజకవర్గం ప్రజల ప్రశంసలు వర్షం.ఆత్మకూరు ,ఉదయగిరి నియోజకవర్గం ల అభివృద్ధి మేకపాటి కుటుంబం తోనె సాధ్యం అన్టూ పల్లె పల్లెన్న ఆత్మకూరు లో విక్రమ్ అన్నకి, ఉదయగిరి రాజన్నకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.త్వరలోనే స్వర్గీయ మేకపాటి గౌతమ్ రెడ్డి అన్న ట్రస్ట్ ద్వారా ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గం లలో పల్లెపల్లెన వాటర్ ప్లాంట్ ల నిర్మాణం, విస్తృత సేవా కార్యక్రమం లు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం.మేకపాటి చొరవతో రోడ్డుకు మోక్షం.. ప్రతినిత్యం వందలాది వాహనాలు ఆ రోడ్డున వెళ్తూ ఎంతో అధ్వానంగా ప్రమాదాలకు గురవుతున్న రోడ్డుకు మేకపాటి రాజగోపాల్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డి చొరవ తీసుకొని ప్రభుత్వం నుండి అతి కొద్ది నిధులు మంజూరు అయినప్పటికి ఆ రోడ్డుకి శాశ్వత పరిష్కారం చూపలన్న లక్ష్యం తొ దాదాపు 5 కోట్లు సొంత నిధులు వెచ్చించి రోడ్డు పనులను వేగవంతం చేయించారు. ఈ ప్రాంతం మీద ఉ ండేటువంటి ప్రేమతో ఎన్నో ఏళ్ల నుంచి ఎంతో అధ్వానంగా ఉ న్నటువంటి కలిగిరి వయా సంగం రోడ్డుకు ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం ఇంఛార్జి గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న మొదటి నెలలోనే వారు చొరవ తీసుకొని రోడ్డు పనులను వేగవంతం చేశారు. ప్రస్తుతం ఆ రోడ్డు పనులు ప్రారంభమై వేగవంతంగా సాగుతున్నాయి ఇప్పటికే నాలుగు కిలోమీటర్ల వరకు రోడ్డుకు తారు వేశారని వారం రోజుల్లో రోడ్డు పనులు పూర్తి చేస్తారని నియోజకవర్గంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి మేకపాటి విక్రమ్ రెడ్డిల సహాయంతో రోడ్డు పని పూర్తికానున్నాయని అందుకు వారికి ప్రజలందరూ ఋణపడి ఉంటామని తెలుపుతున్నారు. మా ప్రాంతాల అభివృద్ధి మేకపాటి కుటుంబం తోనె సాధ్యం అని మా మద్దతు ఆ కుటుంబంకెనని ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గం ప్రజలు తెలుపుతున్నారు.ఇదేవిధంగా వింజమూరు నుండి అధ్వానంగా ఉన్న రోడ్డుకి కాంట్రాక్టర్లు పై ఒత్తిడి చేసి మరమత్తులు చేయిస్తున్న మేకపాటి కుటుంబం కి రెండు నియోజకవర్గం ల ప్రజలు

# రాష్టానికి మంచి జరగాలంటే జగన్ మోహన్ రెడ్డి సీఎం కావాలి - కిలివేటి సంజీవయ్య.



వాస్తవ తెలంగాణ ప్రతినిధి – సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో పేదలకు,పెత్తందారులకు మధ్య జరుగుతున్న ఎన్నికల్లో గెలిచేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని సూళ్లూరుపేట వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు.గురువారం తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం పండ్లూరు, కల్లిపేడు గ్రామాల్లో తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ ఆధ్వర్యంలో వైకాపా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమానికి తిరుపతి పార్లమెంటు ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఎంపీ ఎమ్మెల్యే అభ్యర్థులు రెండు ఓట్లతో మీరు గెలిపించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు మంచి చేసిన జగన్మోహన్ రెడ్డిని మరలా గెలిపించుకుంటే మన కష్టాలు తీరుతాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మండల అధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,ఏఎంసీ చైర్మన్ జనార్దన్ రెడ్డి,వైకాపా రాష్ట్ర కార్యదర్శి కట్టా సుధాకర్ రెడ్డి,ఎంపీపీ ధనలక్ష్మి,మాజీ ఏఎంసీ చైర్మన్ ఒట్టూరు రాధా కిషోర్ యాదవ్,రాష్ట్ర మహిళా కార్యదర్శి రత్నశ్రీ,వైకాపా సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, తంభిరెడ్డి మోహన్ రెడ్డి,నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పేర్నాటి రాహుల్, మెస్ భాస్కర్ రెడ్డి,పట్టణ యువజన అధ్యక్షులు కౌన్సిలర్లు పాలేటి నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి దేవలాల గడ్డ లో పోలీస్ అధికారులు ఎన్నికల అవగాహన



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలు నేపథ్యంలో ఉదయగిరి దేవదాలగడ్డ ప్రాంత ప్రజలకు ఎన్నికల నిబంధనలకు సంబంధించిన పలు అంశాలపై ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల నిబంధన లోబడి ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు ఎవరైనా అసాంఘికగా కార్యక్రమాలకు సంబంధించి డబ్బు మద్యం అక్రమ రవాణా జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు

# చంద్రబాబు కి పవన్ కళ్యాణ్ కు పాలాభిషేకం చేస్తున్న కోనేటి ఆదిమూలం

## కోనేటి ఆదిమూలం మాజీ ఎమ్మెల్యే హేమలతను కలిపిన కొండేపాటి గంగా ప్రసాద్



వాస్తవ తెలంగాణ ప్రతినిధి వరదయ్యపాలెం : సూళ్లూరుపేట డీవిజన్ ఇంచార్జ్ వరదయ్య పాలెం మండలం లోని బత్తలవల్లం పంచాయతీలో చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు ఉమ్మడి అభ్యర్థి కోనేటి ఆదిమూలం పాలాభిషేకం చేశారు. కదూరు పంచాయతి వెంకటరెడ్డి కండ్రిగ లో గంగా ప్రసాద్ ఆధ్వర్యంలో తెదేపా మాజీ ఎంఎల్ఏ హేమలత ను తెదేపా జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కోనేటి ఆదిమూలం వారి ఇరువురికి ఆయన పార్టీ గెలుపుకు కృషి చేసుకొని పసుపు జెండా సత్యవేడు నియోజకవర్గంలో ఎగురవేయాలనీ తెలియజేసారు. ఏడు మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు , మండల నాయకులను ముఖ్యమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను రెండు రోజుల్లో సమన్వయ పరచాలని మీటింగ్ ఎక్కడ సమయం తెలియజేస్తే హేమలత, ఆదిమూలం సమక్షంలో అందరితో చర్చించి పార్టీ విజయం చేకూరేలా ప్రణాళిక రూపొందించి హేమలత కి ప్రచారం నిర్వహించేలా చేయాలనీ టీడీపీ పార్టీ అడ్వైజర్ చంద్రశేఖర్ కు సూచించారు.

# సోషల్ వర్క్ అద్యాపకుడికి ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కార్ అవార్డు ప్రధానం..



నెల్లూరు – వాస్తవ తెలంగాణ :విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం నందు సోషల్ వర్క్ విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తున్న డాక్టర్ బి.వెంకటసుబ్బారెడ్డికి గుజరాత్ లోని గ్లోబల్ మేనేజ్మెంట్ కౌన్సిల్ వారు అందించే ప్రతిష్టాత్మక అవార్డు అయినటువంటి ఆదర్శ విద్యా సరస్వతి రాష్ట్రీయ పురస్కార అవార్డును అందించడం జరిగింది.ఈ అవార్డును విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జీ.ఎం సుందరవల్లి గారు మరియు విశ్వవిద్యాలయ సచివులు ఆచార్య రామచంద్రారెడ్డి గారు ఈ అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీ.ఎం సుందరవల్లి గారు అవార్డు గ్రహీత అయిన వెంకట సుబ్బారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ అధ్యాపకులు డాక్టర్ కే. సునీత ఆర్. మధుమతి లు పాల్గొన్నారు.

# రేపటి నుంచి యథావిధిగా గులాబీ దళపతి కేసీఆర్ రోడ్ షో



హైదరాబాద్ – వాస్తవ తెలంగాణ :బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు రోడ్‌షో శుక్రవారం నుంచి యథావిధిగా కొనసాగనున్నది. కేసీఆర్ ఎన్నికల ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం 48 గంటల పాటు నిషేధం విధించిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటలు పాటు వర్తించేలా ఉత్తర్వులు జారీ చేసింది. నిషేధం అమలులో ఉన్న సమయంలో బహిరంగ సభలు, ప్రదర్శనలు, ర్యాలీలు, ఇంటర్వ్యూలు, రోడ్‌షోలు, మీడియాలో బహిరంగంగా మాట్లాడొద్దని సూచించింది.అదే సమయంలో ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ మీడియాల ద్వారా ఎక్కడా ఎలాంటి ప్రచారం నిర్వహించకూడదని చెప్పింది. మహబూబాబాద్ పట్టణంలో ప్రచారంలో ఉండగా ఎన్నికల సంఘం అధికారులు కేసీఆర్ బస్‌యాత్ర వద్దకు చేరుకొని ఉత్తర్వులు అందజేశారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు బుధవారం రాత్రి 8 గంటలకు ముందుగానే కేసీఆర్ ముగించుకొని ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలోని నివాసానికి వెళ్లిపోయారు. షెడ్యూల్ ప్రకారం.. మహబూబాబాద్‌లో రోడ్‌షో నిర్వహించి.. వరంగల్‌లో బస చేయాల్సి ఉంది. వరంగల్ నుంచి తొమ్మిదో రోజు గురువారం కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో రోడ్ షో నిర్వహించి.. వీణవంకలో బస చేయాల్సింది. ఎన్నికల సంఘం విధించిన గడువు ముగిసిన అనంతరం శుక్రవారం నుంచి కేసీఆర్ యథావిధిగా రోడ్‌షో నిర్వహించనున్నారు. శుక్రవారం 8 గంటల తర్వాత పెద్దపల్లి జిల్లా రామగుండంలో బస్‌యాత్ర కొనసాగించి.. అదే రోజు రాత్రి రామగుండంలోనే బస చేయనున్నారు. శనివారం జగిత్యాల జిల్లాలో రోడ్ నిర్వహించి.. అక్కడే బస చేస్తారు.

# జగన్,సంజీవయ్య వెంటే మేమంతా అంటున్న సూళ్లూరుపేట నియోజకవర్గం ప్రజలు





**సామంతమల్లాం లో ముద్దు కృష్ణ నాయుడు, బాబు ఆధ్వర్యంలో ఘనంగా ఎన్నికల ప్రచారం**

వాస్తవ తెలంగాణ ప్రతినిధి సూళ్లూరుపేట డివిజన్ ఇంచార్జ్ : సూళ్లూరుపేట మండల ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో సూళ్లూరుపేట మండలంలోని మన్నెముత్తిరి పంచాయతీ నుండి ప్రచార యాత్ర ఉదయం 10 గంటలు నుంచి ప్రారంభమై రాత్రి 8.00 గంటల వరకు అన్నీ గ్రామాలలో ప్రజల యాత్రలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు.పై కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఈ ఐదు సంవత్సరాల కాలంలో మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మీహా కుటుంబానికి మరియు ప్రాంతానికి జరిగిన మంచి గురించి ఆలోచన చేసి అదేవిధముగా రాబోవు 5 సంవత్సరాలు మనకి మన ప్రాంత అభివృద్ధికి నేను చేసిన పనిని దృష్టిలో పెట్టుకుని మీ అమూల్యమైన అతి పవిత్రమైన ఓటు ను ఫ్యాన్ గుర్తుకు మే-13 న వేసి అఖండ మెజారిటీతో నన్ను ఎంపీ గా పోటీచేయుచున్న మద్దుల గురుమూర్తి ని ఆశీర్వదించి మీ చల్లని దీవెనలు మాకు అందించాల్సినదిగా కోరుతున్నాను అని అన్నారు.సామంతమల్లాం పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మన గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున నిలబడ్డ ప్రతి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. రేపు జరగబోయే శాసనసభ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గుర్తు ఫ్యాన్ పై మీ అమూల్యమైన ఓట్లను ముద్రించి అఖండ మెజార్టీ తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ డైరెక్టర్ జెట్టి వేణు యాదవ్, బద్దిపూడి మోహన్ రెడ్డి , అల్లురు రమేష్ రెడ్డి , గోవర్ధన్ , వీరస్వామి , మన్నెముత్తిరి సర్పంచ్ చిన్న రాజ , ఆబాక సర్పంచ్ రంజిత్ , మండల కన్వనర్ వాకాటి బాబు రెడ్డి , సర్పంచ్ నెల్లిపూడి ప్రసాద్, కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, చిలక యుగంధర్, భాస్కర్ రెడ్డి , సుధాకర్ రెడ్డి, వెంకటరమణా రెడ్డి, రవితేజ రెడ్డి , గంపల మాధవ్, జోగి వినోద్ , బాలకృష్ణ ,హొ కారికట్టి వెంకటయ్య , మణి, జై గోపాల్ , సుబ్రహ్మణ్యం , చంగయ్య , బాబు రెడ్డి , రాజశేఖర్, హర్షా రెడ్డి , గీతా రెడ్డి , దినేష్ , మురళి, జయచంద్ర, వేణుగోపాల్,వాసు, వెల్తూరు వెంకటేశ్వర్లు, మునస్వామి, దెయ్యాల మునిరాజ, పుల్లా వెంకటేష్, దెయ్యాల మునికృష్ణయ్య, రామదాసు,సర్పంచులు, ఎంపీటీసీ లు,హొ సూళ్ళూరుపేట, సామంతమల్లాం నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# తిరుమల పూడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం



సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజీల మండలంలోకొత్తచెరువు భూమయ్యపాలెం మాచవరం తిరుమల పూడి గ్రామాలలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహిస్తున్న నిలవల విజయశ్రీ: సూళ్లూరుపేట డివిజన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: సూళ్లూరుపేట నియోజకవర్గం ఓజీలి మండలంలో ఉమ్మయ్య పాలెం కొత్తచెరువుమాచవరం తిరుమలవూడి గ్రామాలలోవిస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూగతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పేద ప్రజలకుఎన్నో పథకాలు ప్రవేశపెట్టారురాష్ట్రాన్ని కూడా అభివృద్ధి పదంలో నడిపించినారుమరలా ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి 20 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయిందనిఆమె దయ పట్టారు ఈ రాష్ట్రంలో అరాచక పాలన ఎక్కువైపోయిందిప్రజలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారుగ్రామాలలో త్రాగునీరు రోడ్లు, కరెంటుఉండడానికి ఇల్లు లేక పేద ప్రజలు ఎంతో బాధపడుతున్నారని ఆమె విమర్శించారుమేము అధికారంలోకి రాగానేయువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలునెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి స్కూలుకి వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి 1500 రూపాయలుప్రతి రైతుకు ఏక 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణంవికలాంగులకు ప్రతి నెల 6000 పెన్షన్ వాలంటీర్లకు ప్రతి నెల 10 వేల రూపాయలు గౌరవ వేతనం. 3000 రూపాయల పెన్షన్ 4000 కి పంపు నేను లోకల్ అమ్మాయిని నన్ను ఆదరించాలని నేను తెలుగుదేశం పార్టీ అభ్యర్థి నెలవలసిరి అని నాకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆ కోరారు ఈ కార్యక్రమానికి వెంకటసుబ్బారెడ్డి మునీశ్వర్ నాయుడు కృష్ణమ నాయుడు వంకాయ నాయుడు. భీమవరం ఉదయ్. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# అందుబాటులో లేకపోతే ఇంత అభివృద్ధి జరిగేదా...





## ఆదాల హిమబిందు సూటి ప్రశ్న.

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ):27వ డివిజన్లో నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులతో కలిసి వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆదాల హిమబిందు ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు నిరంతర అభివృద్ధిని మాత్రమే ఆకాంక్షించే నిస్వార్ధ రాజకీయ నాయకులు కొందరు రాజకీయ స్వార్ధపరులు పనిగట్టుకొని లేనిపోని ఆరోపణలు చేస్తున్న నేపథ్యంలో ఆయన కుమార్తె ఆదాల హిమబిందు ఘాటుగా సమాధానం చెప్పారు. ఒక వ్యక్తి అందుబాటులో లేకపోతే ఇంత పెద్ద స్థాయిలో అభివృద్ధి జరిగి ఉండేదా.. అని ఆదాల హిమబిందు సూటిగా ప్రశ్నించారు. అల్లూరు, సర్వేపల్లి శాసనసభ్యులుగా నెల్లూరు ఎంపీగా, నెల్లూరు రూరల్ ఇన్చార్జిగా ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలు మన కళ్ళ ఎదుట నేటికీ కనిపిస్తున్నాయని, రాజకీయ స్వార్థంతో పనికిమాలిన ఆరోపణ చేస్తున్న వ్యక్తులకు ఇటువంటి అభివృద్ధి కనపడలేదా అంటూ తనదైన శైలిలో అవాస్తవ ఆరోపణలు చేస్తున్న వ్యక్తులను ఆదాల హిమబిందు ప్రశ్నించారు. మా కుటుంబ సభ్యుల శ్రేయస్సు కన్నా, జిల్లా ప్రజల సంక్షేమం అభివృద్ధి నాన్నగారికి ఎక్కువగా ఇష్టమని ఆ విషయాన్ని ఆయన కూతురుగా నేను గర్వంగా చెబుతున్నానని ఆదాల హిమబిందు తెలిపారు. ఈ మేరకు ఆమె నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజయానికి మద్దతుగా గురువారం రోజు నియోజకవర్గంలోని 27వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో నగర పార్టీ అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, 27వ డివిజన్ అధ్యక్షులు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి తదితరులతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కేవలం 9 నెలల్లోనే రూ.150 కోట్లకు పైబడి అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వైఎస్ఆర్సిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని మనందరం గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక ప్రజలకు ఆదాల హిమబిందు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో జిల్లాతో పాటు నెల్లూరు రూరల్ నియోజకవర్గం అన్ని విధాల సమగ్ర అభివృద్ధి సాధించాలంటే ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి గార్లను ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి దిశ నిర్దేశంలో ఎన్నికల ప్రచార కార్యక్రమానికి విచ్చేసిన ఆదాల హిమబిందుకు స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలుఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, నగర పార్టీ మహిళా అధ్యక్షురాలు కాకుటూరు లక్ష్మీ సునంద, నగర పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు రొంపిచర్ల సుబ్బారెడ్డి, పాశం తిరుపతి మహిళ నాయకురాలు నందూరి హరితరెడ్డి, మంగమూరు భార్గవి రెడ్డి 27వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ రావాలి



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: మండల కేంద్రమైన ఉదయగిరిలోని షాదీ మంజిల్స్ హాల్ నందు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూరాజ్యాంగాన్ని రక్షించుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అవసరం అని నెల్లూరు జిల్లా ఎంపీ అభ్యర్థికొప్పుల రాజు అన్నారు పట్టణంలో షాజీ మందిర్ లో కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు కొప్పుల రాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ బొమ్మ నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం ఆత్మీయ సమావేశంలో నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల రాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పథంలో నడిపింది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్న ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిర్మించినయాన్ని అన్నారు అంతేగాక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అన్నచి వేసేందుకు కొన్ని పార్టీలు వెనకాడటం లేదని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంముస్లిం మైనార్టీలకు ఎంతో మేలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీలో ఎటువంటి భేదాలు లేకుండా అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఐసీసీ కోఆర్డినేటర్ నాసిర్ అహ్మద్ సిపిఎం నాయకులు కాకు వెంకటయ్య ఎంపీటీసీ కాకు విజయమ్మ మాజీ మండల అధ్యక్షులు బాలయ్య పాస్టర్ సుధీర్ చిన్న సయ్యద్ అఫ్రోజ్ మలాన్ ఎస్ కే సాహత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారుతెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలకు ఓటు వేస్తే అది బిజెపి వేసినట్టేనని ప్రతి ఒక్కరు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుఈ రెండు పార్టీలు ప్రజలను నిర్వీర్యం చేశాయని మీరు ఒకసారి ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఓటేసినట్లయితే అన్ని విధాల ఉదయగిరి నెల్లూరు పాలవెన్లో రెండు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి రాజగోపాల్ మాజీ ఎంపీపీ బాలయ్య కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మేకపాటిని దూషించడం దారుణం



ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి :మండల కేంద్రమైన ఉదయగిరిలోని అరుణ జిరాక్స్ సెంటర్ నందు విలేకరుల సమావేశంలో గురువారం వక్స్ బోర్డ్ డైరెక్టర్ ఘడియల్సి ఎస్థాని ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మేకపాటి కుటుంబం ఒక బ్రాండ్ అని గౌరవ మర్యాదలకు దానధర్మాలకు పెట్టిన పేరు అని అలాంటి వారిని ఆనం వెంకటరమణారెడ్డి అసభ్యకరంగా దూషించడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నామని వక్స్ బోర్డ్ డైరెక్టర్ గడియాల్సి ఎస్థాని ఉదయగిరి ఉపసర్పంచ్ ముత్తుజ హుస్సేన్ షఫీ హక్కుల రెడ్డి తదితరులు పేర్కొన్నారు గురువారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగతంగా ఎవరిని దూషించలేదని తెలుగుదేశం పార్టీకి చెందిన వారు గెలిస్తే మళ్లీ నా దగ్గరికి వచ్చి పనులు అడగవద్దని చెప్పినారే తప్ప దానికి వక్రీకరించి పేర్కొనడం దారుణం అన్నారు తెలుగుదేశం అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తన స్థాయిని నుంచి గౌరవప్రదమైన ఉదయగిరి ప్రాంత ఆణిముత్యాలైన మేకపాటి రాజగోపాల్ రెడ్డిని అసభ్యకరంగా నెల్లూరులో కూర్చొని ప్రెస్ మీట్ పెట్టి విమర్శించడం కాదు నీకు దమ్ము ధైర్యం ఉంటే ఉదయగిరి కి వచ్చి దూషించాలని పేర్కొన్నారు తనకు నోరు ఉందని వ్యక్తిగతంగా మేకపాటి వారిని దూషిస్తే ఇక్కడ ఎవరు చూస్తూ ఉండరని నోరు అదుపులో పెట్టుకుని గౌరవ మర్యాదలతో మాట్లాడాలని మరొకసారి ఇలాంటి దూషణలు చేస్తూ ఉంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు

# పి. ఎన్. పల్లి లో బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ..కార్యక్రమం నిర్వహించిన టిడిపి నాయకులు



.....

మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు గిన్నె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మర్రిపాడు మండలం పడమటి నాయుడుపల్లి పంచాయతీ నాయుడుపల్లి గ్రామంలో.""బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకి గ్యారెంటీ"" కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలం నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్ (బి. ఎల్ .ఏ ) కర్యావుల శ్రీనివాసులు, మన్నే (అంగడి )కొండారెడ్డి, మన్నే కొండారెడ్డి, మన్నే వెంకట సుబ్బారెడ్డి, మసూద్, సద్దాం మానేష్, మల్లి, రవీంద్ర కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని అలాగే ఆత్మకూరు నియోజకవర్గం మాజీ మంత్రి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు బూత్ లెవల్ ఏజెంట్ (బి. ఎల్ . ఎ ) కర్యావుల శ్రీనివాసులు, మన్నే (అంగడి )కొండారెడ్డి, మన్నే కొండారెడ్డి, మన్నే వెంకట సుబ్బారెడ్డి, మసూద్, మానేస్ మల్లి, రవీంద్ర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,అభిమానులు గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు తాజుద్దీన్: వైసిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు గెలవడం ఖాయం: గాజుల తాజుద్దీన్

:



ఉదయగిరి మే 2 వాస్తవ తెలంగాణ ప్రతినిధి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి, గెలవడం ఖాయమని జడ్పీ కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దిన్ తెలిపారు. గురువారం ఆయన వైఎస్ఆర్సిపి అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయగిరి పట్టణ పరిధిలోనిసినిమా హాల్ సెంటర్,మంగలపాలెం రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి వైసీపీ కరపత్రాలను అందించారు. వైసిపి అభ్యర్థులు గెలవడం ఖాయమని, వైసిపి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రెండోసారి ఎంపిక కావడం తథ్యం అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాబోవు రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి జగనన్నఅనిస్పష్టం చేశారు. మే 13వ తేదీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిందిగా ఆయన ఆ ప్రాంత వాసులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ధర్వేష్ మోహిద్దిన్, కాసింసా, బాబు, కరీం, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

# తిరునాళ్లను తలపిస్తున్న కాకర్ల ప్రచారం..!



**నేను లోకల్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాన్ లోకల్..! ఎర్రటి ఎండను వెన్నెలగా మార్చుకొని ఇంటింటి ప్రచారం చేస్తున్న కాకర్ల..!**

**వట్టుకొమ్మల లాంటి పల్లె ప్రాంతాలను ప్రగతి వైపు నడిపిస్తా..!40 సంవత్సరాలుగా ఆదరించిన మేకపాటి కుటుంబం ఏం చేసింది..! ఓటు వేయండి, ప్రశ్నించండి, జవాబు లేకపోతే పక్కన పెట్టండి..!**

**వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉదయగిరి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్**

ఉదయగిరి మే 2 వాస్తవ తెలంగాణ ప్రతినిధి... పల్లె పల్లె కు కాకర్ల ఎన్నికల ప్రచారం తిరునాళ్లను తలపిస్తుంది ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు పెద్ద ఎత్తున బ్రహ్మరథం పడుతున్నారు. వేలాదిమంది ప్రజానీకం ప్రచారంలో పాల్గొంటున్నారు.నేను లోకల్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి నాన్ లోకల్ అని ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. గురువారం ఆయన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉదయగిరిమండలం దాసరిపల్లి వడ్లమూడి పల్లి అప్పసముద్రం తిరుమలపురం చిన్నవారి చింతల గుడి నరవ దుంప వారి పల్లి వెంగళరావు నగర్ గండిపాలెం పంచాయతీలలోని ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. యువత భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, సమస్యలు తెలుసుకుంటూ కరపత్రాలు అందజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. వైసీపీ నుండి టిడిపిలోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి.

ప్రచార రథం పై నుండి కాకర్ల మాట్లాడుతూ మీ గ్రామాల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పట్టుకొమ్మల లాంటి పల్లెలను ప్రగతి పదంలో నడిపిస్తామన్నారు. అభివృద్ధి టీడీపీ హయాంలో మాత్రమే జరిగిందన్నారు. ఇల్లు, రోడ్లు, కాలువలు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేసింది టీడీపీ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం పైనే ఎమ్మెల్యే కు శ్రద్ధ తప్ప, అభివృద్ధి చేయడంలో లేదన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించడం, గ్రావెల్ తరలించడం, దందాలు, కబ్జాలు తప్ప గత ఐదేళ్లలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పాడాలని కోరారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని గెలిపిస్తే ఉదయగిరిఅంధకారం అవుతుందని, దోపిడీ, దౌర్జన్యాలు అధికమవుతాయని తెలిపారు. ఆయన దౌర్జన్యాలు, దోపిడీ లకు అడ్డుకట్ట వేయవలసిన అవసరం ప్రజలపై ఉందన్నారు. గెలవకమునుపే ఓటర్లను బెదిరిస్తున్నారని గెలిచిన తర్వాత వారి రౌడీయిజం ఎలాగ ఉంటుందో ప్రజల గమనించాలన్నారు. పొదుపు గ్రూపులను ప్రవేశపెట్టిన చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేశాడని అన్నారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలసిన అవసరం ఉందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువతకు నెలకు రూ. 3000 నిరుద్యోగ భృతి అందిచడం జరుగుతుందన్నారు. స్కూల్‌కి వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ. 15,000 అందిస్తారని, ప్రతి రైతుకు ఏటా రూ. 20,000 ఆర్థిక సాయం ఇస్తారని, ప్రతి ఇంటికి ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ. 1,500 మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వృద్ధులు, వితంతువులకు నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే రూ.4 వేల పింఛను ఇస్తామన్నారు. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచి పరిశీలించి జూన్‌లో పెంచిన పింఛన్లను అందజేస్తామన్నారు. ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్ అనే నన్ను, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు.

పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమానికి పల్లె జనం కాకర్ల సురేష్ కోసం ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ఆయన వెంట నడిచారు. ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. కాకర్ల సురేష్ ను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కాకర్ల సురేష్ పల్లె జనానికి చేతులు జోడించి నమస్కారం చేస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని వేడుకున్నారు. అవ్వ తాతలను వద్ద ఆశీర్వాదాలు అందుకున్నారు. ఆడపడుచులను ఆప్యాయంగా పలకరించారు. అన్నదమ్ములను అక్కున చేర్చుకుని త్వరలోనే మీ కష్టాలు తీరుతాయని అభయమిచ్చారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. చంటి బిడ్డలను ఎత్తుకొని ముద్దాడారు.పల్లె జనం పూల వర్షం కురిపిస్తూ బాణాసంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళాలతో స్వాగతాలు పలికారు. ప్రజల స్పందనతో ఎర్రటి ఎండ చిన్న పోయింది. ఎర్రటి ఎండను సైతం వెన్నెలగా మార్చుకొని అలుపెరగని బాటసారిగా కాకర్ల సురేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎక్కడికి వెళ్ళినా ఒకటే మాట ఒకటే బాట అదే సైకిల్ గుర్తుకు ఓటు వేస్తాం తెలుగుదేశాన్ని గెలిపిస్తాం అనే నినాదాలె వినిపించాయి. మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి మర్రిపాడు మండలంలో ఓటు ఉందని అది ఆత్మకూరు నియోజకవర్గానికి చెందుతుందని, ఆయన ఇక్కడ నాన్ లోకల్ అన్నారు. అదేవిధంగా వైసీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డికి కూడా నెల్లూరులో ఓటు లేదన్నారు. అవి ఎన్నికల నామినేషన్ పత్రాలలో పొందుపరచడం జరిగిందన్నారు. నాకు వింజమూరులో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి నెల్లూరులో ఓటు ఉందన్నారు. సురేష్ అనేనేను వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోకల్ అని రాజగోపాల్ రెడ్డి విజయసాయిరెడ్డి నాన్ లోకల్ అని తెలిపారు. అన్ని విషయాలను గుర్తుంచుకొని, అందుబాటులో ఉండే వారికి ఓటు వేయాలని విన్నవించారు. 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతం ఆదరించిన కుటుంబం ఏమి చేసిందని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరూ ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని, ఓటు వేసి ప్రశ్నించాలని, జవాబు లేకపోతే పక్కన పెట్టాలని వినూత్న రీతిలో కాకర్ల సురేష్ ప్రచారం చేస్తూ దూసుకుపోతున్నారు

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ బయన్న గానుగపెంట ఓబుల్ రెడ్డి జల్సా మలిశెట్టి వెంకటేశ్వర్లు గడ్డం వెంకటేశ్వర్లు ఎస్ డి కాలేశా ఎస్ డి ఖాజా ఎం జిలాని ఎస్ డి అగ్రం ఎస్.కె మాముద్దీన్ సర్దార్ మహమ్మద్ అలీ జాఫర్ ఆలీ రామయ్య గాడి వెంకటస్వామి రెడ్డి శ్రావణ్ కుమార్ మద్దినేని కొండయ్య విజయమ్మ మద్దినేని మాలకొండయ్య దారపునేని సునీల్ మద్దినేని నారాయణ సిహెచ్ వెంకయ్య మద్దినేని చంద్రమౌళి ఎం ఉషేనయ్యా ఇరిగిన రత్తయ్య ఎరిగిన నాగేశ్వరరావు యలమూరి భాస్కర్ యలమూరు కృష్ణారెడ్డి యలమూరు జన ఆది స్పందన సుబ్బారెడ్డి పందుల బొజ్జయ్య మలిశెట్టి ఏడుకొండలు తిప్పిన బోయిన వెంగళరావు చింతనబోయిన రామకృష్ణ అంబటి బ్రహ్మారెడ్డి రెడ్డి బత్తిన నరసింహారావు అడుసుపల్లి వెంకటసుబ్బయ్య రెడ్డి బత్తిన వెంకటేశ్వర్లు మచ్చ వెంకటేశ్వర్లు రమేష్ దొడ్డ లక్ష్మయ్య వెంకటేశ్వర్లు కాలేశా తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# కొండయపాలెం సచివాలయం పరిధిలో ఇంటింటి ప్రచారం




ఉదయగిరి – వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఉదయగిరి మండల పరిధిలోని కొండాయిపాలెం పంచాయతీ, విరారెడ్డిపల్లి గ్రామాలలో రెండో విడత ప్రచారంలో ఉదయగిరి మండల వైస్సార్సీపీ కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి మరియు మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు రెడ్డి మన్నెం వెంకటమ్మ ఆధ్వర్యంలో గడప గడప ప్రచారం జోరు అందుకుంది.. ఇందులో నాయకులు ప్రతి ఇంటికి తిరుగుతూ సీఎం జగన్ ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు.. ఈ కార్యక్రమ ప్రచారం లో ముఖ్య నాయకులు కరెంటు ఓబుల్ రెడ్డి , మన్నేటి చిన్న బాల రెడ్డి,బాల ఓబుల్ రెడ్డి ,నరేంద్ర నాథ్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, శివ రెడ్డి,%జుశ% వాలంటీర్స్, మరియు పలువురు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

# పడమటి నాయుడు పల్లి లో వైసీపీ నాయకులు ఎన్నికల ప్రచారం.







మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి గ్రామంలో వైసీపీ నాయకులు మన్నే దసరథరామిరెడ్డి, పోలీరెడ్డి చిన్నారెడ్డి ఆధ్వర్యంలో చిలపం చినకొండయ్య,అద్దంకి రామకృష్ణ,గిన్నె వెంకటరమణయ్య, పోలంరెడ్డిఓబుళరెడ్డి,కర్యావుల పక్కిరయ్య, వెంకటసుబ్బయ్య పలువురు కార్యకర్తలు తో కలిసి సమిష్టిగా గడప గడప కు ఎన్నికల ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్కరికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా వేణుంభాక విజయ్ సాయి రెడ్డి ని కూడా ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరికి తెలియజేశారు ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మన్నే దసరథరామిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం సంక్షేమ పాలనా సాగించిందని గ్రామంలో ప్రతి పేదవాడు సంక్షేమ లబ్ది పొందారని తెలిపారు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఆఖండ విజయం సాధించి రెండవ సారి జగన్ ముఖ్యమంత్రి కావడం కాయమని విశ్వాసం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో మన్నే దసరథరామిరెడ్డి, పోలీరెడ్డిచిన్నారెడ్డి ,చిలపంచినకొండయ్య, అద్దంకి రామకృష్ణ,గిన్నె వెంకటరమణయ్య, పొలంరెడ్డి ఓబుళరెడ్డి,కర్యావుల పక్కిరయ్య, వెంకటసుబ్బయ్య వైసీపీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం



సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలంలో,బేరు కుప్పం, టి పి పాలెం, వెల్లూరు, జానికాపురం, గొల్లర కండ్రిగ, టీ పి కోట, నాగలాపురం ఈస్ట్ వెస్ట్, గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బాల గురవయ్య బాబు: సూళ్లూరుపేట డివిజన్ వాస్తవ తెలంగాణ ప్రతినిధి: ఆంధ్ర రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు, బడుగు బలహీన, వర్గాల కోసమే, గతంలో అమలు చేసిందని, బాల గురవయ్య బాబు తెలిపారు. 2003 వ సంవత్సరంలో, వైయస్ రాజశేఖర్ రెడ్డి. పాదయాత్రలో ఏవైతే హామీలు చెప్పినాడు వాటిని ఆయన 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత, ఇల్లు ,ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, విద్యార్థులకు చదువులకు ఫీజు రిమెంబర్ సిమెంట్, రైతులకు ఉచిత కరెంటు, అలాంటి పథకాలు పెట్టి రాష్ట్రాన్ని ఐదు సంవత్సరాల కాలంలో ప్రగతి పదములో, నడిపించి, ప్రజల గుండెల్లో ఒక స్థానము ఆయన సంపాదించుకున్నారు. మా నాన్నగారు. గతంలో ప్రజలకు ఏ విధంగా చేసినారో,అవిదంగాచేయాలంటే రాష్ట్రం బాగుపడాలంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, ఏపీసీసీ అధ్యక్షులు షర్మిలమ్మ సీఎం కావాలని, ఆయన తెలిపినారు. గ్రామాలలో, ఆరు, గ్యారెంటీ పథకాల గురించి వివరిస్తూ, ఎస్సీ ఎస్టీ ఓబీసీ విద్యార్థులకు 30,000 పీజీ విద్యార్థులకు సంవత్సరానికి 40,000. మహిళలకు ప్రతి ఇంటికి సంవత్సరానికి లక్ష రూపాయలు, రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు, పెన్షన్లు. వితంతువులకు, వృద్ధులకు 5000, దివ్యాంగులకు 6000, నిరుపేదలకు ఇల్లు కట్టుటకు,ఐదు లక్షలు, ప్రతి ఇంటికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, దూకరాజపట్నం పోర్టు పనులు చేస్తామని ఆయన తెలిపారు. నేను లోకల్ వాడిని ఒక అవకాశం నాకు. ఇవ్వండి. నన్ను ఆదరించండి. సత్యవేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాల గురవయ్య బాబుకి. తిరుపతి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చింతామోహన్ ఓట్లు వేసి గెలిపించమని కోర

# .ఆనం కి ఘన స్వాగతం పలికిన ఆత్మకూరు అప్పారావుపాలెం వాసులు..



.

ఆత్మకూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):ఆత్మకూరు నియోకవర్గంలోని ఆత్మకూరు రూరల్ మండలంలోని అప్పారావుపాలెం గ్రామ పంచాయతీ లో జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు ఆత్మకూరు నియోజవర్గ టీడీపీ అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి మాజీ శాసన సభ్యులు శ్రీ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బీజేపీ నాయకులు కర్నాటి ఆంజనేయ రెడ్డి , తాళ్లూరి గిరి నాయుడు , ఇతర పార్టీ పెద్దలు పాల్గొన్నారుఈ సందర్భంగా మాజీ మంత్రి ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రకటించిన మేనిఫెస్టో ప్రజామోదంగా ఉందన్నారు. సూపర్ సిక్స్ అంశాలతో పాటు అనేక అంశాలు మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా సాధికారత చేకూరే విధంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 ఏళ్ళ నుండి 59 ఏళ్ళ వయసు వరకు ఉన్న మహిళలకు నెలకు 1500 రూపాయల ఆర్థిక సాయం, ఏడాదికి 3 గ్యాస్ సిలండర్లు, పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని ఋణాలు, మహిళలకు స్వయం ఉపాధి కోసం 10 లక్షల వరకు సబ్సిడీ ఋణాలు ఇలా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ ని, ఎమ్మెల్యే గ నన్ను మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేకపాటి విక్రమ్ ను,నన్ను గెలిపించండి....





**విక్రమ్ తో కలిసి ఆత్మకూరు అభివృద్ధికి కృషి చేస్తా వచ్చే ఎన్నికల్లో ఆనం కు భంగపాటు తప్పదు.. ఎంపి విజయసాయిరెడ్డి.**

ఎ ఎస్ పేట (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):సంక్షేమం,అభివృద్ధిని కోనసాగించేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రతినిధులుగా ఎంపిగా నన్ను,ఎమ్మెల్యే గా మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆశీర్వదించాలని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి కోరారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణ పరిధిలో పలు వార్డుల్లో ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.టౌన్ లో ఏ వార్డుకు వెళ్ళిన వైఎస్ఆర్ కాంగ్రెస్ అభ్యర్థులకు మహిళల,యువకులు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. తొలుత పట్టణంలోని సుల్తాన్ షాహిద్ దర్గాలో వైటస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం మైనారిటిలతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వార్డుల్లో భారీ అభిమాన జనసందోహం నడుమ ర్యాలీ కార్యక్రమం కొనసాగింది. అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి తన స్వలాభం కోసం పార్టీలు మారుతున్నాడని మండిపడ్డారు. అలాంటి వ్యక్తి సిఎం జగన్ మీద విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.కుటిల స్వభావం, నిలకడలేనటువంటి ఆయనకు ఆత్మకూరు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఆత్మకూరు అభివృద్ధికి తన దివంగత సోదరుడు మేకపాటి గౌతమ్ రెడ్డి లక్ష్యాలకు అనుగుణంగా విక్రమ్ రెడ్డి అనేక కార్యక్రమాలు అమలు చేసి జనాదరణ పొందుతున్నారని కోనియాడరు..ఇందుకోసం ఆయన ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోరమ్ (ఏడీఎఫ్) ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారని తెలిపారు.రూ.20 లక్షలతో ఆత్మకూరు, మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఒకటిన్నర సంవత్సరాల్లో మూడు సార్లు ఏడీఎఫ్ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలలో ప్రసిద్ధ కంపెనీల్లో 6,000 మందికి ఉద్యోగాలు కల్పించడం మంచి పరిణామాని చెప్పారు. గ్రూప్ 2, ఇతర పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రూ.4 లక్షల విలువైన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారని చెప్పారు..మేకపాటి గౌతమ్ రెడ్డి (ఎంజీఆర్) ఫౌండేషన్ నిధులతో (రూ.4.5 కోట్లు) ఆత్మకూరు బస్టాండ్ ను కొత్త హంగులతో ఆధునీకరించారని పేర్కొన్నారు..

అంటే ప్రత్యేక అభిమానం అన్నారు. ఈ ప్రాంతంలో బ్రిడ్జిలు, విద్యాలయాలు నిర్మించే బాధ్యత తనదని సీఎం రేవంత్ చెప్పారు. ఈ ప్రాంతంలో మూతపడిన సీసీఐని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. భారతదేశంలో బీజేపీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం కలిసి కుట్రలు చేస్తోందని ఆరోపించారు. 1881 నుండి ఆనాటి బ్రిటిషర్స్ జనాభా లెక్కలను చేపట్టారని తెలిపారు. ప్రతి పదేళ్లకు ఓ సారి దేశంలో జనాభాను లెక్క కట్టడం సంప్రదాయంగా మారిందన్నారు. అయితే 2021 నుండి జనాభాను బీజేపీ లెక్క కట్టలేదన్నారు. ఎనిమిది రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలను పడగొట్టి రిజర్వేషన్ల రద్దు చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో 400 సీట్లు గెలిస్తే రిజర్వేషన్?లు రద్దవుతాయని.. మీ ఓటుతో రిజర్వేషన్?ను రద్దు చేయించుకుంటరా.. లేక రిజర్వేషన్ రద్దు చేద్దామంటున్న బీజేపీ ప్రభుత్వాన్ని రద్దు చేస్తరా ఆదిలాబాద్ ప్రజలు ఆలోచన చేయండన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన బిజెపి, బీఆర్ఎస్ కార్యకర్తలు



## సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది చేరికలు

తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకే బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు ప్రారంభమయ్యాయి అని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు , గురువారం రోజున మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇమాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు , వీరికి మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు, సత్యనారాయణ గౌడ్ , ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేస్తుందని మరో అడుగు ముందుకేసి ఆగస్టు 15 న రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తమని తెలిపారు, జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, శీల యాదగిరి , వెంకటయ్య , ముత్యాలు , రవి, కుమార్, కృష్ణ, మహేష్, సాజిద్, కృష్ణ, స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు , తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సంగారెడ్డి జిల్లా: కేరళ మాజీ ఎంపీ తో దామోదర రాజనర్సింహ భేటీ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి లోని దామోదర్ రాజనర్సింహ మంత్రి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దామోదర్ రాజనర్సింహ గృహంలో కేరళ మాజీ ఎంపీ. ప్రస్తుత అభ్యర్థి, ఏ సి సి మెదక్ జిల్లా ప్రత్యేక పరిశీలకులు రాజ్మోహన్ ఉన్నితన్ భేటీ అయ్యారు. ఈ భేటీలో జైరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ శేఖర్ గెలుపునకు అనుసరించవలసిన వ్యూహాలపై చర్చించేందుకు వారు అనుసరించవలసిన వివం ఎలా పనిచేస్తుందనేది కార్యకర్తలకు తెలియజేస్తారని వారు తెలిపారు.

## సీఎం రోడ్ షో కి భారీగా తరలిన ఇమాంపూర్ నాయకులు : సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు కు మద్దతుగా సిద్దిపేటలో ఏర్పాటుచేసిన రోడ్ షో కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొంటున్న నేపథ్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థిగా నీలం మధు కు మద్దతుగా తూప్రాన్ మండల%శీ% ఇమాంపూర్ గ్రామం నుండి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో శిలా యాదగిరి భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలతో వాహనాలలో బయలుదేరి వెళ్లారు, ఇమాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్ళారు

## ఉపాధి హామీ కూలీలతో పనీ చేస్తూ చేసిన అభివృద్ధి వివరిస్తూ ప్రచారం: అధ్యక్షుడు బాబుల్ రెడ్డి



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజి ఐఏఎస్ అధికారి వెంకట్రామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి తెలిపారు తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి పెద్ద చెరువు వద్ద ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలతో కలిసి పనిచేసి కూలీలను బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ హయాంలో చేసిన అభివృద్ధి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని వారిని అభ్యర్థించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 4000 పింఛన్ ఇస్తానని ఇవ్వలేదని ధాన్యానికి 500 మద్దతు బోనస్, మహిళలకు 2500 ఇవ్వలేదని ఎన్నికలలో అన్ని హామీలు ఇచ్చారని కానీ ఒక్క పథకం కూడ సరిగా అమలు చేయలేదని విమర్శించారు ఒక ఆర్టీసీ బస్సు పథకం తప్ప మిగతా ఏ ఒక్క పథకం అమలు చేయలేదని అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ పదేళ్ల పరిపాలనలో పేద బడుగు బలహీన వర్గాల అన్ని వర్గాల ప్రజలకు అన్ని పథకాలను అమలు చేసిన ఘనత కెసిఆర్ కు ఉందని అన్నారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు వెంకట్రామిరెడ్డి గెలిస్తే 100 కోట్లతో పేద మధ్య తరగతుల వారికి విద్యతో పాటు, నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు ఇస్తానని హామీ ఇచ్చారని ఫంక్షన్ హాల్ నిర్మించి పెళ్లిళ్లకు ఉచితంగా ఇస్తానని వాగ్దానం చేశాడని తెలిపారు ఉన్నత చదువులు చదివిన వెంకట్రామిరెడ్డి మెదక్ జిల్లాపై పూర్తి అవగాహన ఉన్న ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పట్లోరి రాజీరెడ్డి , మన్నె కృష్ణ , ప్రశాంత్, రమేష్, అశోక్, జయరాం, యాదగిరి, సత్యనారాయణ, ఆంజనేయులు, కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, స్వామీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా మెదక్ పట్టణ వాసి మంగా నాగరాజు గౌడ్ నియామకం



కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్ :మెదక్ జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా మెదక్ పట్టణ వాసి మంగా నాగరాజు గౌడ్ గురువారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు, అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు , రమేష్ లకు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాగరాజు గౌడ్ ను కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ // కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదును భారీ మెజారిటీతో గెలిపించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట, మంతూర్, కాజీపేట పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల గురించి వివరించి హస్తం గుర్తు కే ఓటు వేసి అఖండ మోజార్టీతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ను గెలుపించలని కోరారు. గత 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలననీ చూసాం. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన ప్రభుత్వాన్ని కుటుంబ పాలన వ్యవహారం తీరు రాజకీయాన్ని నడిపించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో ఐదు గ్యారంటీలు అమలుచేసి ప్రజా పాలనతో ముందుకు సాగుతున్నరన్నారు. ఆగస్టు 15 లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండలం మహిళ అధ్యక్షురలు వినోద, సీనియర్ నాయకులు యుత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు అయా అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంటుపై కాషాయ జెండా ఎగరడం ఖాయం ఓబిసి మోర్చా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్



వాస్తవ తెలంగాణ న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి పవన్ :జహీరాబాద్ పార్లమెంట్ అందోల్ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం మండలం సీతానగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఓబిసి మోర్చా రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆలే భాస్కర్ రాజ్ , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మన భారతదేశాన్ని ఆర్థికంగా సామాజికంగా సుస్థిర పరుస్తూ , దేశ అభివృద్ధిని కాంక్షిస్తూ సరిహద్దుల్లో అంతర్గత భద్రతలో రాజీ పడకుండా నిరంతరం శ్రమిస్తున్న మన దేశ ప్రధానమంత్రి మోడీ అన్నారు.ప్రపంచ దేశాలు గర్వించే స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందడం ప్రతి భారతీయుడికి గర్వకారణం అన్నారు . ఈ సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ పై కాషాయ జెండా ఎగరేయడమే లక్ష్యంగా బిజెపి కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు . మన మోడీ ప్రధాని అయ్యాక సంగారెడ్డి నాందేడ్ జాతీయ రహదారి నిర్మాణం. నిజాంపేట్ నారాయణఖేడ్ బీదర్ రోడ్డు పనుల ప్రారంభం. ఇలాంటి అభివృద్ధి పథకాలే కాకుండా ప్రజల కోసం ఆయుష్మాన్ భారత్ రైతుల కోసం ఫసల్ బీమా యువత కోసం ముద్ర లోన్లు విశ్వకర్మ యోజన, గ్రామాలు సిసి రోడ్లు , డంపింగ్ యార్డు, పల్లె ప్రకృతి వనాలు , ప్రతి ఇంట మరుగుదొడ్డి, స్వచ్ఛ జల అభియాన్ ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన నరేంద్రమోడీ గారి నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలని ఆలే భాస్కర్ రాజు కోరారు . జహీరాబాద్ పార్లమెంటులో కాషాయం జెండా ఎగరేయడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త ప్రతి ఓటర్ని కలిసి బీబీ పాటిల్ విజయం కోసం కృషి చేయాలని వారు కోరారు... ఈ కార్యక్రమంలో మండల మాజీ జడ్పిటిసి బ్రహ్మం భాజప సీనియర్ నాయకులు రాములు., శంకరయ్య, కృష్ణ, జైపాల్ .రాజు, పెంటయ్య, రమేష్, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు : ఎస్ఐ కరుణాకర్ రెడ్డి

మనోహరబాద్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మనోహరాబాద్ మండలం కొండాపూర్ శివారులో పరిశ్రమ మండలి లో అక్రమ%శీ%గ బ్లాస్టింగ్ లు చేస్తున్న విషయం తెలుసుకున్న వీఆర్ఏ హనుమంత్ పై కొండాపూర్ గ్రామానికి చెందిన బద్రి చిన్న నాగరాజు దాడి చేశడని, హనుమంతు ఫిర్యాదుతో అతనిపై కేసు నమోదు చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు ఏలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న నాగరాజుకు సంబంధించిన డాక్టర్ జెసిబి సీజ్ చేసినట్లు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు




## జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా మెదక్ పట్టణ వాసి మంగా నాగరాజు గౌడ్ నియామకం



కొల్చారం వాస్తవ తెలంగాణ న్యూస్ :మెదక్ జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారిగా మెదక్ పట్టణ వాసి మంగా నాగరాజు గౌడ్ గురువారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు, అదనపు కలెక్టర్లు వేంకటేశ్వర్లు , రమేష్ లకు పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నాగరాజు గౌడ్ ను కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు.

## 50 కుటుంబాలు యువకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక....

నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ): నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని నెల్లూరు నగరంలోని వివిధ డివిజన్స్ నుండి 50 కుటుంబాల వారు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ మేరకు గురువారం సాయంత్రం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో తోక సాయికుమార్ ఆధ్వర్యంలో 50 కుటుంబాల యువకులు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పెద్ద సంఖ్యలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం మంచి పరిణామాన్ని వారందరికీ వైసిపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. భవిష్యత్తులో వారందరికీ అన్ని విధాల అండగా ఉంటానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. స్వచ్ఛందంగా పార్టీలో చేరిన వారిలో విజయ్ ప్రదీప్, ఉపేంద్ర, శ్రీహరి, కిషోర్, చరణ్, సుధీర్, జగన్, ప్రజల తోపాటు వారి మిత్రబృందం సభ్యులు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి వైవీ రామిరెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ. ఎన్నికల ప్రచారం






మర్రిపాడు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):మర్రిపాడు మండల కేంద్రంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు ఇంటింటా తిరిగి కరపత్రాలు అందజేసి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూర్ శాసనసభ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి లకు మే 13వ తేదీన జరిగే ఎన్నికలలో తమ పవిత్రమైన ఓటు సైకిల్ గుర్తుపై వేసి పార్లమెంట్ శాసనసభ్యులను గెలిపించవలసిందిగా కోరారు.టీడీపీ యువనాయకులు గంగినేని శ్రీనివాసులు నాయడు, యువ నాయకులు ముప్పాల వెంకట చౌదరి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి టిడిపి సూపర్ సిక్స్ కర పత్రాలు పంపిణీ చేసారు

జనసేన మండల అధ్యక్షురాలు ఓరుగంటి ప్రమీల, తెలుగుదేశం పార్టీనాయకులు అరికట్ల పుల్లపు నాయుడు , మాలపాటి సుబ్బయ్య, రాటకొండ సురేష్ , నాయబ్ రసూల్ , చిన్న జనసేన, ఓబులేష్, బాలయ్య తిరుపతి టిడిపి, జనసేన కార్యకర్తలు తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# దాసరి సేవా రత్న అవార్డును అందుకున్న చల్లా బ్రదర్స్




సూర్యాపేట టౌన్, మే 02 (వాస్తవ తెలంగాణ న్యూస్) : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన చల్లా కన్స్ట్రక్షన్స్ అధినేతలు చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మీప్రసాద్ సోదరులు దాసరి సేవా రత్న అవార్డును అందుకున్నారు. బుధవారం రాత్రి బంజారాహిల్స్ ప్రసాద్ ల్యాబ్ లో జరిగిన సమావేశంలో అవార్డును అందుకున్నట్లు గురువారం వారు విలేకరుల సమావేశంలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో గత కొన్నేళ్లుగా వివిధ సామాజిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వారి సేవలను గుర్తించిన తెలుగు ఫిల్మ్ చాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలుగు దర్శకుల మండలి,మా అసోసియేషన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మా మాజీ అధ్యక్షులు జయభేరి ప్రొడక్షన్ అధినేత మురళీమోహన్, డైరెక్టర్ల సంఘం అధ్యక్షులు తమ్మారెడ్డి భరద్వాజ, ప్రముఖ హీరో సుమన్, జెడి చక్రవర్తి, దర్శకులు రేలంగి నరసింహారావు, ముత్యాల సుబ్బయ్య, హీరోయిన్ కవిత, దవలసత్యం, మాదాల రవి, ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ సాయికుమార్ల చేతుల మీదుగా అవార్డును స్వీకరించినట్లు వారు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంకు చెందిన చల్లా బ్రదర్స్ కు దాసరి ఫిలింఫేర్ అవార్డు రావడం పట్ల పట్టణ ప్రముఖులు మేధావులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి వైద్యానికి ఆర్థిక సహాయం అందజేసిన వాట్సాప్ గ్రూప్ సభ్యులు



వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గం, మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఆర్కే నగర్ లోని అద్దె ఇంట్లో నివసిస్తున్నా 33 సంవత్సరాల వ్యక్తి నిరంజన్, గత మూడు నెలల నుండి లివర్ వ్యాధితో, కడుపులో అల్సర్ తో బాధపడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నాడు, నిరంజన్ భార్య కూడా ఒకటే కిడ్నీతో జీవిస్తుంది, వారికి ముగ్గురు సంతానం, నిరంజన్ కు మూడు నెలల నుండి ఉపాధి లేక ప్రస్తుతం వైద్య ఖర్చులకు, ఇల్లు గడవడానికి కూడా కష్టంగా ఉందన్న విషయాన్ని తన భార్య విజయ ద్వారా మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజును సంప్రదించడం జరిగింది. సదరు విషయాన్ని మానవసేవే మాధవసేవ గ్రూప్ సభ్యులతో చర్చించి కొంతమంది గ్రూప్ సభ్యుల సహకారంతో గురువారం 10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుగా అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ రోజు విడిచి రోజు సెలైన్ వైద్యంతో జీవిస్తున్న నిరంజన్ కు మానవతా దృక్పథంతో దాతలు బాధితుడు నిరంజన్ కు ఫోన్ పే 91006 06376 గూగుల్ పే ద్వారా మీ సహాయాన్ని అందించవలసిందిగా కుమ్మరి రాజు కోరారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, ఉదారి సత్యనారాయణ యాదవ్, నితిన్, నాగేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని స్పిన్నింగ్ మిల్ కార్మికులు ఇండ్లల్లో కరెంటు లేక ఇబ్బందులు పడుతున్నారు



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి: సంగారెడ్డి జిల్లా : సదాశివపేటలో ప్రియదర్శిలో గత 8 ఏళ్ల కింద ఫ్యాక్టరీ మూతపడి కార్మికులకు రావాల్సిన బకయిలు చెలించలేదు ఫ్యాక్టరీ క్వార్టర్ లో 60 ఫ్యామిలీ లు ఉంటున్నారు వారికి కరెంట్ మరియు వాటర్ కనెక్షన్ లేవు.గత ప్రభుత్వం మా గొడును పట్టించుకోలేదు.ఇపుడు ఉ న్న ప్రభుతం అన్న మా గోడును పటించుకొవాలని, మాకు రావాల్సిన బకాయిలు చెలిచాలని కోరుకొటునము శేఖర్, ఇసాక్ , వెంకట్ రెడ్డి, విర్ శెటీ, సుబ్బా రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రవీందర్ రెడ్డి తెలిపారు

# మేడ్చల్ మే 4వ తేదీన సాయంత్రం బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో



మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ జిల్లా కేంద్రంలోని మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మే 4వ తేదీన సాయంత్రం బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో ఉన్న సందర్భంగా కార్యక్రమం స్థలాన్ని మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు,నియోజకవర్గ బీ ఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి , మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్ తో కలిసి సభ స్థల పరిశీలన చేసిన మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ తుడుం గణేష్, కౌడే మహేష్ కురుమ,మర్రి శ్రీనివాస్ రెడ్డి,జంగా హరికృష్ణ యాదవ్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, మహమ్మద్ మహబూబ్ ఆలీ, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చెర్వుకొమ్ము శేఖర్ గౌడ్, మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చీదు వీరభద్రా రెడ్డి, మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శానాల విష్ణుచారి, మున్సిపాలిటీ బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్,వార్డు అధ్యక్షులు నాచారం బాల మల్లేష్ యాదవ్, కౌడే శ్రీశైలం కురుమ, రఘు, నాచారం మహేష్ యాదవ్, దొంతరబోయిన శంకర్ ముదిరాజ్, నర్సింగ్ యాదవ్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తుల మల్లేష్, రాజు, అనిల్,గడ్డం రాజు,లవంగు శైలేందర్ వంజరి,అత్వెల్లి బాబు గౌడ్ సంజీవ రావు, ఆబెద్ ,తాజ్ బీ ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు నాగార్జున రెడ్డి, మంగలి రఘు,అవతార్, అజర్ చింటు,నాని,చంటి బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ ప్రయోజనాల కోసం ఐటీ దాడులు చేపిస్తున్నారు ఎమ్మెల్యే చింత ప్రభాకర్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :భారతీయ జనతా పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రతిపక్ష పార్టీల నాయకుల పై ఐటి దాడులు చేయిస్తుందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అదే బిజెపి పార్టీ నాయకులు ఎన్ని తప్పులు చేసినా వెనుకేసుకుని వెళుతున్నారని ఆయన మండిపడ్డారు ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు బిఆర్ఎస్ ఎప్పుడూ భయపడదని ఆయన తెలిపారు. మెదక్ పార్లమెంట్ స్థానంలో టిఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందని ఓర్చుకోని బిజెపి నేతలు తమ నేదల ఇళ్లపై ఐటి సోదాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి ఐటీ సోదాలకు పార్టీ నాయకులు భయపడరని తెలిపారు బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.

# శ్రీరంగవరం నూతన బీఆర్ఎస్ కమిటీ ఎన్నిక



మేడ్చల్ వాస్తవ తెలంగాణ :మేడ్చల్ మండలం శ్రీరగవరం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీని మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. శ్రీరంగవరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా కొర్వి బాల్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ లు గా జిన్నారం అశోక్, పొన్నబోయిన రవి, జనరల్ సెక్రటరీగా దాది శంకర్, సెక్రటరీగా ముత్యాల మాధవరెడ్డి, క్యాషియర్ గా నాగారం సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పోచంపల్లి జనార్ధన్ గౌడ్, కన్వీనర్లుగా భామిని బాలకృష్ణ, నాగారం కుమార్, సలహాదారులుగా మేరెడ్డి రంగారెడ్డి, చింతల రాములు, సద్ది రాజిరెడ్డి, దుబ్బ బాలేష్, పి.చంద్రశేఖర్ గౌడ్, ఎస్సి సెల్ అధ్యక్షునిగా పెర్క భిక్షపతి, యూత్ అధ్యక్షులుగా దాది వినోద్, వైస్ ప్రెసిడెంట్ గా కుమ్మరి అనిల్, జనరల్ సెక్రటరీగా రాళ్ళకత్వ వినోద్, సెక్రటరీగా కొర్వి రమేష్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, మండల జనరల్ సెక్రటరీ సుదర్శన్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, రఘుపతిరెడ్డి, యూత్ అధ్యక్షులు హరత్ రెడ్డి, మేడ్చల్ మండల వైస్ ఎంపీపీ వెంకటేశ్, నాయకులు రాజమల్లారెడ్డి, మెట్టు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ, శేఖర్ రెడ్డి, మల్లేష్ యాదవ్, సంజీవ, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటా ప్రచారం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలోని 38వ వార్డులో టిఆర్ఎస్ యువత యువ నాయకులు శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో కోట్లాది రూపాయలతో సంగారెడ్డి పట్టణం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ వారు మాట్లాడేది అన్నీ అబద్ధపు బూటకూరు మాటలని శ్రావణ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ వారి మాటలు వినకుండా టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి కారు గుర్తుకు ఓటేసి వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందామని ఆయన ఇంటింటా ప్రచారం చేశారు.

# టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి మద్దతుగా ఇంటింటా ప్రచారం.





సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా మెదక్ పార్లమెంట్ బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా గురువారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి పట్టణంలోని 38వ వార్డులో టిఆర్ఎస్ యువత యువ నాయకులు శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పాలనలో కోట్లాది రూపాయలతో సంగారెడ్డి పట్టణం అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ వారు మాట్లాడేది అన్నీ అబద్ధపు బూటకూరు మాటలని శ్రావణ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ వారి మాటలు వినకుండా టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థికి కారు గుర్తుకు ఓటేసి వెంకటరామిరెడ్డిని గెలిపించుకుందామని ఆయన ఇంటింటా ప్రచారం చేశారు.



# ట్రాఫిక్ పోలీసుల వాహనాల తనిఖీలు.

సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి మండలం ఎమ్మెన్నార్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధించారు. బైక్ పై ప్రయాణించేవారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ పోలీసులు చెప్పేది మన మంచి కోరి చెబుతున్నారని ప్రయాణికులు తెలిపారు.

# టిఆర్ఎస్ నాయకుని చిట్టి పండ్లు ఐటీ శాఖ దాడులు




సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ నాయకుడు సిడిసి మాజీ చైర్మన్ సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ భర్త విజయేందర్ రెడ్డి కి చెందిన శ్రీ వరసిద్ధి వినాయక చిట్ సంస్థలు ఉన్నాయి. ఐటి శాఖ అధికారులు బుధవారం రాత్రి సోదాలను నిర్వహించారు రికార్డులను పరిశీలించి లావాదేవీలపై ఆరాధించారు అర్ధరాత్రి వరకు తనిఖీలు కొనసాగాయి విజయేందర్ రెడ్డి నివాసంలోని అధికారులు సోదాలు చేసినట్లు సమాచారం తెలిపారు. ఐటి శాఖ అధికారులు టిఆర్ఎస్ అధికారులపై దాడులు చేయ దురదృష్టకరం అన్నారు. ఇన్ని ఏళ్ల చరిత్రలో బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకుల పై దాడులు నిర్వహించడం గమనించవలసిన విషయమని సి డి సి మాజీ చైర్మన్ విజయేందర్ రెడ్డి తెలిపారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న కాంగ్రెస్ పార్టీ



నర్సాపూర్,వాస్తవ తెలంగాణ // కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మదును భారీ మెజారిటీతో గెలిపించాలని మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజి రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట, మంతుర్, కాజీపేట పలు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల గురించి వివరించి హస్తం గుర్తుకే ఓటు వేసి అఖండ మోజార్టీతో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ను గెలుపించలని కోరారు. గత 9 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పాలననీ చూసాం. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన ప్రభుత్వాన్ని కుటుంబ పాలన వ్యవహారం తీరు రాజకీయాన్ని నడిపించారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలో ఐదు గ్యారంటీలు అమలుచేసి ప్రజా పాలనతో ముందుకు సాగుతున్నరన్నారు. ఆగస్టు 15 లోపు రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంపీ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ గుప్తా, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండలం అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, రుస్తుంపెట్ ఎంపీటీసీ అశోక్, నర్సాపూర్ మండలం మహిళ అధ్యక్షురలు వినోద, సీనియర్ నాయకులు యుత్ కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు అయా అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Publisher,Owner by:**CHINTHALA RAMAKRISHNA,H**.No.9-17/2A Mandal,: **GUMMADIDLA** Dist:SANGAREDDY,T.State 502313.
Editor:**CHINTHALA RAMAKRISHNA**,Printer :**MALLIKARJUNANAGAR**.D.No.465/1Mandal,:**GUMMADIDLA** Dist: SANGAREDDY, TS,.**RNI NO:TELTEL/2022/81794.**Phone :8499902850